మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్ / నారాయణపేట



దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న హరీష్ రావు , చిత్రంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

**బడ్జెట్లోనూ ప్రాధాన్యత లేదు, మంత్రి పదవి కూడా ఇవ్వలే**

**శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశాం**

**మహబూబ్‌నగర్‌లో మీడియాతో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

**మహబూబ్‌నగర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బిసి వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా మోసం చేస్తుందని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిద్ధిపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య వర్ధంతి జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కెసిఆర్ ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. బీసీలను..కుర్వ..గొల్ల కురుమలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది.. వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం 7 కోట్లలోపు నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని ఈ విషయంపై నిలదీసినట్టు పేర్కొన్నారు. యాదవులకు గొర్లు ఇస్తామని నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేసారని గుర్తుచేశారు. 14రోజులకు ఒకసారి నీళ్ల వచ్చేవి ప్రతి రోజు నీళ్ల ఇచ్చామని, రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసామని చెప్పారు. సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి అయిందని, మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి, జయంతి అధికారకంగా చేయాలనీ కెసిఆర్ కోరిన వెంటనే ఆదేశాలు జారీ చేసారని పేర్కొన్నారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని , కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వడం లేదన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేసింద్రని, విద్య..ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

## ఖేల్ సంసద్ మహోత్సవ్ వేడుకలకు రండి

**గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కోరిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ**



గవర్నర్‌కు ఆహ్వాన లేఖ అందజేస్తున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఖేల్ సంసద్ మహోత్సవ్ ముగింపు వేడుకకు ముఖ్య అతి థిగా హాజరుకావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ఎంపీ డీకే అరుణ కోరారు. లోక్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో ఎంపీ డీకే అరుణ భేటీ అయ్యారు. ఏప్రిల్ 9 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే క్రీడా మహోత్సవం గురించి గవర్నర్‌కు వివరించారు. ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ మేరకు 24న మహబూబ్ నగర్ వేదికగా జరిగే ముగింపు వేడుకకు హాజరవుతానని సాను కూలంగా స్పందించినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎంపీ వెంట బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విమర్శలు, ప్రతి విమర్శలు

# పట్టించుకోం..




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- **విజన్ 2047తో మహబూబ్‌నగర్ అభివృద్దే లక్ష్యం**
- **ఎడ్యుకేషన్, తాగునీరు, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై సమగ్ర ప్రణాళికలు**
- **రూ.600 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు టెండర్లు పూర్తి**
- **సీఎం ఆశీస్సులతో ఎడ్యుకేషనల్ హబ్ గా అడుగులు**
- **ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3, ప్రభాత వార్త :** మహబూబ్‌నగర్ పట్టణాన్ని భవిష్యత్తులో ఒక సమగ్ర, ప్రణాళికాబద్ధమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 సంవత్సరాల 3 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ గతంలో ఎన్నడూ ఎవ్వరూ ఊహించని విధంగా మహబూబ్‌నగర్ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లు, ట్రిపుల్ ఐటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ఎన్నో ఉత్తమ విద్యాసంస్థలు పట్టణానికి తెస్తున్నాం అని, కొత్తగా వచ్చే విద్యా సంస్థల ద్వారా ఇతర జిల్లాల నుంచి విద్యార్థుల రాక పెరిగి, రెంటల్ హౌసింగ్, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు అర్బన్ ప్లానింగ్ రంగాలలో సమగ్ర ప్రణాళికలు చేపడుతున్నారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అసెంబ్లీ లో బిల్లు పెట్టి పాస్ చేయించామని, దీని ద్వారా పట్టణంలో పెద్ద స్థాయి అభివృద్ధి జరగడమే కాకుండా ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సైతం సులభంగా లభించే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చెందిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు పొందే మార్గం సుగమం అయిందని అన్నారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జనాభా 3 లక్షల 30 వేలు ఉందని, 2047 వరకు సుమారు 5 లక్షల జనాభా పెరిగే అవకాశం ఉందని , దానిని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ పట్టణానికి రోజుకు సుమారు 40 లీలిదీ నీటి అవసరం ఉండగా, 20-30 లీలిదీ మాత్రమే అందుబాటులో ఉందని, లీకేజీలు, పంపింగ్ సమస్యలు కూడా నీటి సరఫరాను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ..220 కోట్ల వ్యయంతో వాటర్ ఆగ్మెంటేషన్ స్కీమ్ చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, పట్టణంలో 14 రిజర్వాయర్ల నిర్మాణం 18.6 మిలియన్ లీటర్ల అదనపు నీటి నిల్వ సామర్థ్యం , 40 కిలోమీటర్ల ఫీడర్ పైప్లైన్లు , 209 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ భవిష్యత్తులో 60 లీలిదీ నీటి సరఫరా అందే విధంగా ఈ ప్రణాళిక రూపొందించబడుతుందని ఆయన చెప్పారు. పట్టణ ప్రాంత ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని పలు కాలనీల్లో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయని, దానికి కారణం అనియంత్రిత లేఅవుట్లు, ఆక్రమణలే కాకుండా చిన్న రహదారులు

-మిగతా4లో..



ఫిష్ ట్యాంకులను ప్రారంభించి, చేపలను వదులుతున్న మంత్రి, ఎమ్మెల్యే

# బయోఫ్లోక్ ఫిష్ ట్యాంక్‌లు ప్రారంభం

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి :**

**మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**బాలానగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని మొదంపల్లి గ్రామంలో పద్మనాభ రెడ్డి, హరికాంత్ రెడ్డిలు నూతనంగా ఏర్పాటు చేసిన బయోఫ్లోక్ ఫిష్ ట్యాంక్‌లను రాష్ట్ర మత్స్య, క్రీడల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, పద్మనాభరెడ్డి, హరికాంత్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని రైతులు, యువకులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో ఆధునిక వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బయోఫ్లోక్ ఫిష్ కల్చర్ వంటి కొత్త సాంకేతికతలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకువచ్చి, యువతకు ఆదాయ వనరులు సృష్టించడం తమ లక్ష్యమని తెలిపారు. మోదంపల్లి గ్రామంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్గత విభేదాలు తొలిగేనా...?

**- అభివృద్ధికి గ్రహణం వీడేనా...! - సర్పంచ్ వర్సెస్ అధికార పార్టీ**



ప్రారంభోత్సవానికి నోచుకొని బేతీ రక్షక్ నెట్ హౌస్ షెడ్డు

**వంగూరు,ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** గత స్థానిక ఎన్నికలలో నాకే సర్పంచ్ పదవి కావాలని పట్టుబట్టి స్థానిక సమరంలో తన వర్గీయులతో ముందుకు సాగడంతో సొంత పార్టీ నాయకులతో అంతర్గత విభేదాలు తలెత్తాయి. ఎన్నికలో సమయంలో ఎమ్మెల్యే ఇరు వర్గాల నాయకుల మధ్య తలెత్తిన వర్గపోరును సరి చేయకపోవడంతో ఆనాడు ఏర్పడిన అంతర్గత విభేదాలు రోజురోజుకు పెరుగుతూనే వచ్చాయి. రెబల్‌గా బరిలో నిలిచి సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాత గ్రామ అభివృద్ధి పనులకే ఎమ్మెల్యేను సర్పంచ్ కలువకపోవడంతో గ్రామంలో నిర్వహించే అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు, ప్రభుత్వ పనులకు ఎమ్మెల్యే హాజరు కాకపోవడం విడ్డూరంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టిన సందర్భంలో కూడా కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ రెబల్‌గా గెలిచిన సర్పంచ్ వర్గీయులకు మనస్పర్థలు చోటుచేసుకోవడంతో కొన్ని ప్రదేశాలలో మంజూరైన సిసి రోడ్లను, మరో ప్రదేశంలో నిర్మించడం సోషనీయంగా మారింది. గ్రామ అభివృద్ధి రైతన్నల ఆవేదనను పట్టించుకోని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రత్యేక నిధులను తీసుకువచ్చి అభివృద్ధికి కంకణ బద్ధులై ఉండాల్సిన సర్పంచ్ ఎన్నికల సమయంలో జరిగిన విభేదాలను దృష్టిలో పెట్టుకోని తన పంతం నెగ్గాలనే తన వర్గీయులతో కలిసి అభివృద్ధి పనులలో పాల్గొంటున్నడంతో కాంగ్రెస్ నాయకులు కోపోద్రిక్తులవుతున్నారని చెప్పుకోవచ్చు. బేతీ రక్షక్ నెట్ హౌస్ మార్చి నెలలో వంగూరు మండల కేంద్రంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల సాగు చేసుకునేందుకు మంజూరైన పథకాన్ని రైతుల పంట పొలాలలో ఏర్పాటుచేసిన షెడ్యూలను ప్రారంభించేందుకు మహిళా సమైక్య అధికారులు ఎమ్మెల్యేను ఆహ్వానించగా స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ నాయకుల మధ్య ఏర్పడిన విభేదాల వల్ల ఎమ్మెల్యే ప్రారంభోత్సవానికి రాకపోవడంతో నేటికీ కూడా ఆ ప్రారంభోత్సవం జరగలేదు. ఈ షెడ్డు ద్వారా రైతులు కూరగాయల సాగు చేసుకొని అధిక దిగుబడిని సాధించి అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తే కింది స్థాయిలో మాత్రం ప్రభుత్వ నిబంధనలను ఆశయాలను తుంగలో తొక్కి తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు ప్రయత్నం కొనసాగిస్తున్నారు తప్ప రైతు, ప్రజల ప్రయోజనాలు మాత్రం పాలకులు, నాయకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని చెప్పుకోవచ్చు. పంతాలు, పట్టింపులు ఎన్నికల సమయంలో ఉండాలి కానీ తమపై నమ్మకం పెట్టుకొని గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధి కోసం పంతాలను పక్కకు పెడితే అభివృద్ధి జరుగుతుంది కానీ నా పంతం గెలవాలనే ఉద్దేశంతో ముందుకు పోతే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పుకోవచ్చు. కనీసం ఎమ్మెల్యే అయిన గ్రామంలో ఏర్పడిన సమస్యను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి పాటుపడుతారనుకుంటే పట్టించుకోవడంలేదని వంగూరు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. వంగూరు మండల కేంద్రమైన గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామాల్లో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో అర్థం చేసుకోవచ్చు. సీఎం రేవంత్‌రెడ్డి యొక్క సొంత మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గాలను ఏర్పాటు చేసుకొని తమ పంతాలను నెగ్గించుకోవడానికి అభివృద్ధిని గాలికి వదిలేస్తున్నారు.

# కొడంగల్‌ను అభివృద్ధి చేసిందే బిఆర్ఎస్ పార్టీ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

**రుణమాఫీ అన్నీ అబద్ధాలే.. నీ కొడంగల్‌లో నిజంగా అమలైందా? మాజీ మంత్రి హరీష్ రావు**

**మద్దూరు,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు కొత్తపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లిలో వెలసిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు ఆరాధ్య దైవమైన గురులోక మాసంద్ (బావోజి జాతర)కు బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు హరీష్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, అంజయ్యయాదవ్, రామ్మోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. తిమ్మారెడ్డి పల్లి గ్రామ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.8 కోట్లు, ఆలయ అభివృద్ధి కోసం రూ.80 లక్షలు,బంజారా భవన్ నిర్మాణం కోసం రూ.50 లక్షలు పట్నం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం బిఆర్ఎస్ పార్టీ ప్రారంభిస్తే కావాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆపడం జరిగిందని అన్నారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని అబద్ధాలే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నిజం కాదా అని నేను కొడంగల్ లోనే ఉన్న ఈ ప్రాంత గ్రామాలకు వెళ్దాం దా అని హెచ్చరించి అలాగే ఈ ప్రాంత గిరిజనుల భూములు తీసుకొని ఎన్నో కేసులు వేయడం జరిగిందని తెలిపారు. మరో కొత్త కోణంతో నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్ట్ పనులు చేపట్టడం జరిగిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయని ఆరు పథకాలను కేరళ రాష్ట్రంలో అమలుపరుస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా కేరళ ప్రజలకు తెలపడం శోచనీయంగా ఉందని ఎద్దేవా చేశారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా బిఆర్ఎస్ పార్టీ విద్య, వైద్యంలో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం, వైన్స్ దుకాణాలలో గౌడన్నలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. గిరిజనులు రాజకీయంగా అభివృద్ధి చెందాలనే భావంతో ప్రతి తాండను గ్రామ పంచాయతీలుగా మార్చడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు పేద ప్రజల కోసం మనిషి పుట్టుక నుండి మరణించే వరకు ఉపయోగపడే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్, మధుసూదన్ రెడ్డి,దౌల్తాబాద్ జెడ్పిటిసి కోట్ల మహిపాల్, బాల్ సింగ్ నాయక్,మాజీ గ్రంథాల చైర్మన్ శాసన రామకృష్ణ, మద్దూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు మంచి మిత్రుడు..

**ఉద్యమంలో కలిసి పని చేశాం..**

**అధికారంలోకి వచ్చాకే అబద్ధాలు మాట్లాడుతున్నాడు**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్,ఏప్రిల్3,ప్రభాతవార్త :** హరీష్‌రావు నాకు మంచి మిత్రుడు.. ఉద్యమంలో కలిసి పని చేశాను.. అధికారంలోకి వచ్చాకే అబద్ధాలు మాట్లాడుతున్నాడు అంటూ విప్, మహబూబ్‌గర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖ రెండుబ్యాలెన్స్ తప్పాయని పేర్కొన్నారు. రెండు కీలకశాఖలు హరీష్ రావు వద్దే ఉన్నాయని అవి పూర్తి వైఫల్యం చెందాయి అన్నారు. కాళేశ్వరం కడితే అది కూలిపోయిందని పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల వివాదాల్లో కూరుకుపోయిందన్నారు. గతంలో జీతాలు కూడా ఇవ్వలేని ఏర్పడిందని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందని రిటైర్మెంట్ వయసు పెంచి 17,000మంది పెన్షన్ బెనిఫిట్స్ పెండింగ్‌లో పెట్టారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆ భారం అంతా కాంగ్రెస్ ప్రభుత్వంపై పడింది అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం 66 వేల కోట్లు వడ్డీలు కడుతుందన్నారు.

## బాలానగర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

**మంత్రి తుమ్మలకు వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి**

**కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తుమ్మల ఆమోదం**



మంత్రి తుమ్మలతో ఫోన్లో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**బాలానగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమోదం తెలిపారు. రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పై తుమ్మల తక్షణమే సానుకూలంగా స్పందించారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని మొదంపల్లి గ్రామంలో బయోఫ్లోక్ ఫిష్ ట్యాంకుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన రైతులు మొక్కజొన్న అమ్మకాల్లో ఇబ్బందులను గురించి ఎమ్మెల్యే, మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లేనందువలన రైతులు పడుతున్న ఇబ్బందుల పై పూర్తి అవగాహన కలిగిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రైతులతో పాటు తాను కూడా మొక్కజొన్న రైతుల కష్టాలను మంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కు మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉండగా, బాలానగర్ మండలంలో అత్యధికంగా మొక్కజొన్న పండిస్తున్న రైతులు స్థానికంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లేనందున, మండల పరిసర ప్రాంతాలలో ఉన్న దాన కంపెనీలలో క్వింటాలు రూ.1600 లకే అమ్ముకోవాల్సి వస్తోందని, దీనివల్ల పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కి రాక రైతులు పూర్తిగా నష్టపోతున్నారని చెప్పారు. మొక్కజొన్న కొనుగోలుకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రాన్ని నాగర్‌కర్నూల్‌లో ఏర్పాటు చేశారని, అయితే అది చాలా దూరంగా ఉండటంతో బాలానగర్ నుంచి నాగర్ కర్నూలుకు వెళ్లలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో మొక్కజొన్న రైతులు తాము పండించిన పంటను తక్కువ ధరకే అమ్ముకొని నష్టపోతున్నారని తెలిపారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో బాలానగర్ లో కూడా మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులు నష్ట పోకుండా చూడాలని మంత్రి వాకిటి శ్రీహరిని అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ విషయం పై స్పందించిన

-మిగతా4లో..

## యెన్నం అండగా..

# స్కాలర్‌షిప్‌ల పండుగ

**ఎన్ఎంఎంఎస్‌లో 60 స్కాలర్షిప్‌లు మనబిడ్డలకే**

**ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆశయానికి అడుగులు**

**నేడు క్యాంప్ ఆఫీస్‌లో విద్యార్థులకు సన్మానం**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నేడు ఎమ్మెల్యే క్యాంప్ స్కాలర్షిప్‌ల పండుగ జరగనున్నది. ఎన్ఎంఎంఎస్ లో స్కాలర్షిప్ పొందిన విద్యార్థులకు వినూత్న రీతిలో స్వయంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సన్మానం చేయనున్నారు. ఒక విద్యావేత్తగా విద్య ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తిగా విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు యువత తలరాతలు మారుతాయి అని బలంగా నమ్మి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ మహబూబ్‌నగర్‌లో ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అడుగులు పడుతున్నాయి.సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎడ్యుకేషన్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో, అదే బాటలో తాను పయనిస్తూ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ తన సొంతడబ్బులతో "మహబూబ్‌నగర్ ఫస్ట్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 30 రోజుల శిక్షణ శిబిరంలో మహబూబ్ నగర్ నియోజకవర్గం విద్యార్థులే అత్యధిక స్థానాలను పొందారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి 80 మంది ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించగా అందులో 60మంది విద్యార్థులు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అందులోనూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో తర్ఫీదు పొందిన విద్యార్థులే ఉండడం విశేషం. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక్కో ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగు ఏళ్ల పాటు పొందనున్నారు. ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులలే కాదు వారి తల్లిదండ్రుల ఆనందానికి సైతం అవధులు లేవు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నారు. తమ పిల్లల్లో ఇంత ప్రతిభ ఉందని గుర్తించి జాతీయస్థాయి మెరిట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం అని చెబుతున్నారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**టి పిసిసి ఉపాధ్యక్షుడు డా.చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పురాతన ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం కొండనాగుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లలమ్మ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన ఆలయాల అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు గ్రామ సర్పంచ్ కె .పద్మ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్, ఓబిసి జిల్లా చైర్మన్ గిరి వర్ధన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, బిసి ఐక్య వేదిక చైర్మన్ కాశన్న యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతిరావు, మండల ఉపాధ్యక్షుడు మశన్న, మండల ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, ఉప సర్పంచ్ నరసింహ, గ్రామ అధ్యక్షుడు మహమూద్, బుచ్చన్న, చంద్రమోహన్, రామస్వామి గౌడ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కొండ నాగులలో జరిగిన మల్లలమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

## బీరెల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా మారుస్తా...

**గ్రామ సర్పంచ్ కవిత రాధకృష్ణా రెడ్డి**

**గద్వాల ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** బీరెల్లి గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతమైన, అత్యంత సుందరీకరంగా, తీర్చిదిద్దు తానని గ్రామ సర్పంచ్ కవిత రాధకృష్ణ రెడ్డి అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆమె మాట్లాడుతూ బీరెల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంగా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా చేయడమే గ్రామ పాలకుల లక్ష్యం అని ఆమె అన్నారు. పారిశుద్ధం పై ప్రత్యేక కార్యాచరణ చేపడుతామని, గ్రామపంచాయతీలో మురుగు నీరు, చెత్త చెదారం లేకుండా, ఆరు నెలల్లో పైలెట్ గ్రామంగా తీర్చి దిద్దుతామని అన్నారు. బీరెల్లి గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బీరెల్లి గ్రామపంచాయతీ ని బహిరంగ మలవిసర్జన, వ్యర్థ రహిత గ్రామంగా మార్చడం గ్రామపంచాయతీ ముఖ్య ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా బీరెల్లి గ్రామంలో ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రతను తమ విదిగా భావించి గ్రామ అభివృద్ధిలో పాల్పంచుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేటట్లు చేయడమే కాక దానిని వాడుకునే విదంగా చేయడం కూడా గ్రామ పంచాయితీ బాధ్యత అన్నారు. బీరెల్లి గ్రామ ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం వెంటనే ఆపివేయాలి అని సూచించారు.

## పేదలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**నవాబుపేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది చెక్కులు అండగా నిలుస్తున్నాయని ఎనుమునగండ్ల గ్రామ కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులు అన్నారు. నవాబుపేట మండల కేంద్రానికి చెందిన పుట్టి అపర్ణ, బడికెల శివరాజు ఎనుమనగండ్ల గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాద్రి కి వైద్య ఖర్చుల నిమిత్తమై, జడ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లబ్ధిదారునికి చెక్కులను గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల యువజన నాయకులు నీలకంఠం, శివకుమార్, రాజు, మండల మైనారిటీ అధ్యక్షులు వాహిద్, కోట్ల రాజేష్, ఆనంద్, బంక వెంకటయ్య, అంజన్ కుమార్, బ్యాగరి నర్సిములు, జమ్ముా వార్డ్ మెంబర్లు కోస్గి వెంకటయ్య, మర్కంటి రాజు, కొనింటి బాలయ్య, కోస్గి శేఖర్, కొనింటి రఘు, ఎర్ర రామస్వామి, కోస్గి ఆంజనేయులు, బండారి వెంకటయ్య, కోస్గి లక్ష్మయ్య, డబ్బ రాజు, కోస్గి గణేష్ తదితర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**గద్వాల ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 99 వ జయంతి కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

## రూ.10లక్షల వ్యయంతో భవనం నిర్మాణ పనులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని కంసానిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. శుక్రవారం మహిళా సమైక్య భవనానికి స్లాబ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ఆమె అన్నారు. స్లాబ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీమర్ల లలిత వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పోల జితేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది కర్నె లక్ష్మీనారాయణ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, బయ్య శ్రీనివాసులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## దేవరకద్ర ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

**దేవరకద్ర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిన సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి న్యాయవాదులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని, చిన్నచింతకుంట మండలం దమ్మగ్నాపూర్ గ్రామంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని వారి నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేసిన శ్రీనివాస్ గౌడ్ గవర్నమెంట్ లీడర్, రాజా భాస్కర్, బివి రత్నం, ఆర్ఆర్ మన్యం. ఈ చట్టం ద్వారా న్యాయవాదుల భద్రతకు మరింత భరోసా కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఇది కీలక అడుగుగా భావిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయం న్యాయవాదుల హక్కులను కాపాడడంలో మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు.



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న న్యాయవాదులు

## రాష్ట్రస్థాయిలో దేవరకద్ర విద్యార్థి ప్రతిభ



**దేవరకద్ర, ఏప్రిల్3 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో దేవరకద్ర విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర రెండవ ర్యాంకును కైవసం చేసుకుంది. పట్టణానికి చెందిన జర్నలిస్టు సంఘం గౌరవ అధ్యక్షులు రమేష్ చారి, మాధురి దంపతుల కూతురు వి.నిత్య మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సంస్కార్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. విద్యార్థి నిత్య రాష్ట్రస్థాయిలో ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని సాధించింది. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన బహుమతిని ఈనెల 14న హైదరాబాదులో బహుమతి పొందుతున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థి ఉత్తమ బహుమతి సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

# తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**కొమురయ్య పోరాట స్ఫూర్తి భావి తరతరాలకు అందించాలి: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటంలో రైతాంగ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా గ్రీన్ బెల్ట్, పద్మావతి కాలనీలో ఆయన విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. తొలి తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన చేసిన త్యాగం, స్ఫూర్తి మలి తెలంగాణ ఉద్యమానికి దారిదీపంగా నిలిచిందని గుర్తుచేశారు. వెట్టిచాకిరి, దోపిడీ వంటి సామాజిక అన్యాయాలపై ఆయన సాగించిన పోరాటం ఫలితంగా ప్రజలకు న్యాయం చేకూరిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ఆయనకు అందిస్తున్న నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రాజు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కుర్వ సంఘం అధ్యక్షులు సూద నర్సింహులు, శాంతన్న యాదవ్, నగర కార్పొరేటర్లు నర్సింహులు యాదవ్, విఠల్ రెడ్డి, తిరుమల వెంకటేష్, బిసి సంక్షేమ శాఖ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

# ఎస్ఐఆర్‌లో జోగులాంబ గద్వాల జిల్లా అద్భుత ప్రగతి

**21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరువ**

**గద్వాల ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఇటీవలి కాలంలో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లడంతో జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా గుర్తించి, వాటిని వేగంగా సరిదిద్దే దిశగా జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తున్న సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ 63శాతం నుండి 74శాతంకు పెరిగి భారీ మెరుగుదల నమోదు చేసిందన్నారు. ఫలితంగా జిల్లా 27.02.2026 నాటికి రాష్ట్ర స్థాయిలో 21వ స్థానంలో ఉండగా, 31.03.2026 నాటికి 3వ స్థానానికి చేరుకుందన్నారు. ఇది తక్కువ సమయంలో సాధించిన విశేష విజయంగా కలెక్టర్ పేర్కొన్నారు. నిరంతర సమీక్షలు, సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు. ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు, మండల స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, రాజకీయ ప్రతినిధులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయాన్ని పెంచి, పారదర్శకతతో ముందుకెళ్లామన్నారు. తన దిశా నిర్దేశంలో మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత దృఢ నాయకత్వం, క్రమశిక్షణ, సమష్టి కృషి, సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించాలని, త్వరలోనే మన జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# పేదలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్

**సీఎం రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**దేవరకద్ర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ ఉన్నదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలానికి చెందిన లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి, చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డలకు భరోసాగా పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీకి అదనంగా సీఎంఆర్ఎఫ్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరమని ఆయన కొనియాడారు. అలాగే రాజకీయాలకు అతీతంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకే చెక్కులు అందజేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలన్న, జంగం రవి ,తిరుపతయ్య, జానకి రాములు, వెంకటేష్, నారాయణ, మహేష్ గౌడ్, కోట్ల కృష్ణయ్య, కోట్ల పాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.




కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# ఎస్సైగా మహమ్మద్ మొయిజుద్దీన్‌కి పదోన్నతి

**- జిల్లా ఎస్పీ జానకి చేతుల మీదుగా చిహ్నం బహూకరణ**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ మొయిజుద్దీన్ ఏఎస్ఐ నుండి ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి డి.జానకి ఆయనకు పదోన్నతి చిహ్నాన్ని తన చేతుల మీదుగా బహుకరించారు. శ్రీ మొహమ్మద్ మొయిజుద్దీన్ గారు 1989 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్‌గా సేవలో ప్రవేశించి, అలంపూర్, తిమ్మాజిపేట్, జడ్చర్ల, పెద్దకొతపల్లి, కోస్గి పోలీస్ స్టేషన్లలో కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అనంతరం 2012లో హెడ్‌కానిస్టేబుల్‌గా, 2018లో ఏఎస్ఐగా పదోన్నతులు పొందారు. డీసీఆర్ బి, సీసీఎస్ మహబూబ్‌నగర్, హన్వాడ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో సేవలందించి, ప్రస్తుతం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. తన విశిష్ట సేవలకు గాను ఇప్పటివరకు 70 కాష్ రివార్డులు, 18 జీఎస్ఈ లు, 12 ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అదేవిధంగా 2013లో సేవా పతకం, 2017లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీస్ పతకం, 2019లో ఉత్తమ పోలీస్ పతకం, 2025లో ఐపీఎం మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, "మొయిజుద్దీన్ క్రమశిక్షణ, అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత ప్రశంసనీయం. ఈ పదోన్నతి ఆయన దీర్ఘకాల సేవలకు లభించిన గౌరవం" అని అభినందించారు. అలాగే పదోన్నతి తోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని తెలిపారు.



జిల్లా ఎస్పీ జానకి చేతుల మీదుగా చిహ్నం బహూకరణ చేస్తున్న దృశ్యం

# అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు

**రేషన్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని టీపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలో వార్డు వార్డులో రేషన్ షాపు ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో రేషన్ షాపులను ప్రారంభించారు. గతంలో రేషన్ షాపులు సూదుర ప్రాంతంలో ఒకే దగ్గర అన్ని రేషన్ షాప్ లు ఉండడంతో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతుండేవారని, ప్రస్తుతం ప్రతి వార్డు లో ఒక రేషన్ షాప్ ఏర్పాటు చేయడంతో కార్డు కలిగిన లబ్ధిదారులు సులువుగా రేషన్ సరుకులు తీసుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట తహాశీల్దార్ సైదులు గౌడ్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, పార్టీ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడపాల గోపాల్ రెడ్డి, పి.శారదమ్మ, కపిలవాయి చంద్రమోహన్, పార్టీ కార్యకర్తలు, రేషన్ డీలర్లు, అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



అచ్చంపేట పట్టణంలో కాలనీ రేషన్ షాప్‌లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

## త్వరలోనే డంపింగ్ యార్డ్‌కి శాశ్వత పరిష్కారం

**డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి హామీ**



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** అతి త్వరలోనే వీరన్నపేట వాసులకు డంపింగ్ యార్డ్ వ్యర్థాల నుంచి విముక్తి కలిగిస్తామని, శాశ్వత పరిష్కారం అందిస్తామని మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌లోని వీరన్నపేట్‌లోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. వీరన్నపేట్ ప్రజలు ఎంతో కాలంగా డంపింగ్ యార్డ్ నుండి వచ్చే వ్యర్థ పదార్థాల నుండి వచ్చే దుర్వాసన సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ డంపింగ్ మొత్తాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులు తో మాట్లాడి వీలైనంత తొందరగా డంపింగ్ యార్డ్ ని శాశ్వతంగా పరిష్కరిస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టాక్కీఉద్దీన్, కార్పొరేటర్ మోసిన్, అధికారులు, రహమాన్, జహగీర్ అలీ, ఎండీ నిసర్, మరియు కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య



నివాళులర్పిస్తున్న మోడల శ్రీనివాస్ సాగర్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన స్ఫూర్తితో ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగించాలని బీసీ సమాజ్ రాష్ట్రకార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్‌సాగర్ అన్నారు. మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లోగల దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ జాక్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

**గద్వాల ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పరంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు 05.04.2026 తేదీన ఉదయం 10:00 గంటలకు డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయుటకు జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



ఆర్థిక సహాయం చేస్తున్న బిజెపి నాయకులు

**నవాబుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ మండలం కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన కమ్మరి యాదయ్య అకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న మండల బిజెపినాయకులు గ్రామ బిజెపిపార్టీ నాయకులు పాశం నరేందర్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసహాయాన్ని అతని కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ , ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, గ్రామ బూత్ అధ్యక్షులు మల్లె పల్లి వెంకటేష్, సీనియర్ నాయకులు పాశం నరేందర్, పాశం నర్సింలు, కమ్మరి శ్రీనివాసులు, సోమ గాని మల్లేష్, మురుగని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ పరీక్షల రుసుము తగ్గించాలి

**రీవాల్యుయేషన్ ఫీజు మినహాయింపు ఇవ్వాలి : ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాలమూరు యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బీటెక్ పరీక్షల రుసుమును తగ్గించాలని, రీవాల్యుయేషన్ ఫీజును పూర్తిగా మినహాయించాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ జి.ఎన్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు రవితేజ, రవికిషోర్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన బీటెక్ ఫలితాల్లో విద్యార్థుల పాస్ శాతం కేవలం 47 మాత్రమే నమోదవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని ఏబీవీపీ నాయకులు తెలిపారు. యూనివర్సిటీలో బీటెక్ కోర్సు ప్రారంభమైనప్పటి నుండి తగిన స్థాయిలో శాశ్వత ఫ్యాకల్టీ లేకపోవడం, అనుభవజ్ఞులైన అధ్యాపకుల కొరత, సమగ్ర ల్యాబ్ సదుపాయాల లేమి వంటి కారణాలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ప్రాక్టికల్స్ నిర్వహణ కోసం ఇతర కాలేజీలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం విద్యా నాణ్యతపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపడం అన్యాయం అని, ముఖ్యంగా రీవాల్యుయేషన్ ఫీజులు వసూలు చేయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భాను, శివ మార్తాండ్, భరత్, సంయుక్త కార్యదర్శులు భరత్, వినయ్, సాయి చరణ్ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

# పాఠశాలకు పంపాలంటేనే భయం..

**తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన ఘటనలు : పి.ఓ.డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి**



పి.ఓ.డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి

**నారాయణపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో బాలికలపై వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పి.ఓ.డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి పేర్కొన్నారు. ఇటీవల మోమినాపూర్ పాఠశాలలో విద్యార్థినిపై ఉపాధ్యాయుడు లైంగికవేధింపుల ఘటనమరువకముందే, నారాయణపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల పసి బాలిక తేజశ్రీని హత్య చేసి చెరువు కట్టపై మృతదేహం పడేసిన దారుణ ఘటన జిల్లాలో కలకలం రేపిందని తెలిపారు. ఈ ఘటనలో బాలికపై అత్యాచారం చేసి, చెవులు మరియు కాళ్లలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు ఆరోపణలు ఉన్నాయని, పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారని చెప్పారు. పసిపిల్లల నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు పాఠశాలకు పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోమినాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడు చేసిన ఘోర చర్యలో అతనికి సహకరించిన ఆరుగురు ప్రస్తుతం జైలులో ఉన్నారని గుర్తు చేశారు. ఇటువంటి వరుస ఘటనలతో తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మానవత్వం కోల్పోయిన కొందరు యువకులు ఈజీమనీ, మద్యం వ్యసనాలకు బానిసలై అమానుష ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కామవాంఛల కోసంపసిపిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరాల కోసం హత్యలు చేయడం కూడా సాధారణంగా మారిపోతున్నదని అన్నారు. బాలల సంరక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నప్పటికీ, అమలు లోపంతో ఇటువంటి ఘటనలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు ఇప్పుడువారిని బయటకు పంపాలంటేనే భయపడుతున్నారని చెప్పారు. ఆటపాటలతో గడవాల్సిన బాల్యం భద్రత లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారని తెలిపారు. జిల్లాలో బాలల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని లక్ష్మి డిమాండ్ చేశారు. ఇలాంటి కామాంధులపై కఠినమైన చట్టాలను అమలు చేసి సమాజానికి భద్రత కల్పించాలని ఆమె కోరారు.

## అన్నాసాగర్‌ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



అన్నాసాగర్ హెల్త్ సబ్ సెంటర్ రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్‌నాయక్

**భూత్పూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) మధుసూధన్‌నాయక్ శుక్రవారం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం(హెల్త్‌సబ్‌సెంటర్), నర్సరీ, గ్రామపంచాయతీపారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఆరోగ్య ఉపకేంద్రం(హెల్త్ సబ్‌సెంటర్)లో రికార్డులను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను అడిగి తెల్సుకున్నారు. గ్రామ పంచాయతీ భవనాన్ని సందర్శించి గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించినఅంశాలనుఇక్కడి సర్పంచి ఆలశ్రీకాంత్‌రెడ్డిని అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంధి పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**నారాయణపేట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య 99వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టరేట్ ఏవో శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్వో రషీద్‌లతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీధర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధపోరాటంలో కీలకపాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల, జ్యోతి, అన్వేష్, ముస్తఫా, శివ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**కల్వకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తును శిలువ వేసిన రోజులు గుర్తు చేసుకుంటూ గుడ్ ఫ్రైడేను కల్వకుర్తి చర్చిలలో క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా ఉపవాస దీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ స్థానిక ఎంబి చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ జేబీ రాజు, జ్యోతి పాస్టమ్మ, చర్చి చైర్మన్ జోహాన్న విల్సన్, సెక్రటరీ రామస్వామి, జాయింట్ సెక్రెటరీ జగదీష్, సురేష్ బాబు, ఏసుక్రీస్తు శిలువపై పలికిన 7 మాటలను సందర్భంగా ధ్యానించారు. ఏసుక్రీస్తు మానవాళిపై చూపించిన ప్రేమ ఎంతో గొప్పదని విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం ప్రాణాన్ని త్యాగం చేశాడని తెలిపారు. అనంతరం ప్రత్యేకతలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, ఇంజమూరి రాజు, విజయ్ కుమార్, బొల్లె రాజు, యూత్ చైర్మన్ నేరటి రవి, వైస్ చైర్మన్ జ్యోతి ప్రసాద్, సెక్రటరీ ఆనంద్, చింటూ, జాయ్, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్

**ఉప్పునుంతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి ఉప్పరి పల్లి నుంచి మర్రిపల్లి మార్గంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేశారు. శుక్రవారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ బిగింపు కోసం స్తంభాలు, దిమ్మె నిర్మాణ పనులు ప్రారంభించారు.

## హిందూ సమ్మేళనానికి తరలిరండి

**ఇంటింటికీ తిరిగి ఆహ్వాన పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు**

**జడ్చర్ల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరుతూ హిందూ సమ్మేళన ఉత్సవ సమితి సభ్యులు కోరారు. ఈనెల 9న జడ్చర్ల లోని గౌడ ఫంక్షన్ హాల్‌లో సమ్మేళనం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేరకు ప్రతిరోజు నిర్వాహకులు ఇంటింటికి తిరిగి ఆహ్వాన పత్రికలు అందజేశారు. శుక్రవారం 23వ వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో దాచేపల్లి చంద్రయ్య, తోట రెడ్డి, సమితి సభ్యులు పాల్గొన్నారు.


**IN THE COURT OF HON'BLE IIIrd Addl. DISTRICT & SESSIONS JUDGE, R.R. DISTRICT:: AT. L.B.NAGAR**
**I.A. No. 702 of 2025**
**In**
**O.S. No. 1143 of 2018**

Between:
**T. Mallesh Yadav** ...Plaintiff
And
**K. Sri Ram Reddy & others** ...Defendants

To,
**Res No-47-** Veerabomma Krishna Kishore S/o. V. Kumara Swamy, R/o. H.No. 1-8, Madavanipally, Mahabub Nagar District - 509201. T.S.

**NOTICE**

Take notice that the above plaintiff filed the above I.A against you for impleadment in above case in respect of the suit property i.e., in Sy No: 494 situated at Nadergul Village, Balapur (M), R.R District, for Declaration of Title perpetual Injunction and the above case is posted to **29/4/2026** for your appearance. Make it convenient to appear on **29/4/2026 at 10.30 AM** before the above court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//

**(A. Ramesh Yadav)**
**A. Shobha Rani**
**Advocates**
#14-158, Shamshabad Vill. R.R.Dist **Cell: 9440097099**
**Counsel for Plaintiff**


## ట్రాఫిక్ పోలీసులకు చల్లని నీటి బాటిల్స్ పంపిణీ

**- సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ సేవా కార్యక్రమం**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సుశ్రుత పీపుల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చల్లని నీటి బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా హాస్పిటల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డా. మధుసూదన్‌రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రతిరోజూ తీవ్ర ఎండ లో పనిచేస్తున్న సిబ్బంది తమ వద్ద చల్లని నీరు నిల్వ ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ప్రతినిత్యం విధుల్లో ఉన్న సమయంలో ఉపయోగించుకునేందుకుట్రాఫిక్ సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్‌ఇన్స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బంది డా. మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్య రంగానికి పెద్దపీట

◆ టిపిసిసి ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ◆ తాడురు పాఠశాలలో ఘనంగా 75వ వసంతోత్సవ వేడుకలు

**ఉప్పునుంతల, ఏప్రిల్3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేసిందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా 75వ వసంతోత్సవ వేడుకలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కా రామస్వామి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథి హాజరై డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితంగా ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని అన్నారు. విద్యారంగం బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్, గురుకుల పాఠశాలల బలోపేతం చేసి పేద విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యతోపాటు వారికి మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం తెలంగాణ విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపకుండా, ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులను పంపిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యా పట్ల చిన్నచూపు చూడడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, దీంతో విద్యతోపాటు సంస్కృతి, సామాజిక, మానవ విలువలు పెంపొందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్నమౌలిక వసతులు ఆసరా తీసుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు దోహదపడుతుందన్నారు.



**పలువురిని అలరించిన ఆట పాట కార్యక్రమం:** పాఠశాలలో నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలు పలువురుని అలరింపజేశాయి. ప్రజా నాయకులు జక్కా గోపాల్ ఏరంచు ఊరు, ఊరు అంచూ ఏరు ఎటుపార చూసిన ఎడారిలో ఉన్న పాట రచయిత గాజుల లక్ష్మీనారాయణ, మోహన్, శివ, పండు, అశోక్, ఆంజనేయులు ఆలపించిన గానం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చార కొండ వెంకటేష్, ప్రొ॥ లక్ష్మీనారాయణ, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, ఎంపిడిఓ రేవత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మామిళ్ళపల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షుడు కట్ట అనం తరెడ్డి, మాజీ జడ్పీ టిసి అనంత ప్రతాప్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాది బుచ్చి రెడ్డి, రాజేష్ రెడ్డి, సర్పంచులు ఏలేటి అలివేల, చింత గాళ్ళ శ్రీనివాసులు, జిల్లెల్ల జగత్ రెడ్డి, మహేష్ సింగ్, తాడూరు ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, శ్యామల, కమల, వసంత కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**■ నారాయణపేట జిల్లా ఎస్పీ డా. వినీత్**



**నారాయణపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో, కొంతమంది యువత తక్కువ సమయంలో సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశించి క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ డా. వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి, జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశకు గురై ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం కూడా ఉందని, దీంతో కుటుంబాలు తీవ్రంగా దెబ్బ తింటాయని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్స్ చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. అలాగే బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఈ మాయలో పడకుండా జాగ్రత్తపడాలని, తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్పీ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, వారి రోజువారీ కార్యకలాపాలను గమనిం చాలని సూచించారు. మ్యాచ్‌ల సమయంలో పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్రికెట్ వంటి ఆటలను వినోదంగా మాత్రమే చూడాలని, వాటిని బెట్టింగ్‌ల కోసం ఉపయోగించకూడదని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్‌యాప్స్ వంటి అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియ జేయాలని, సమాచార దాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు

**■ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి**



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**చిన్న చింతకుంట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దమగ్నాపూర్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండలంలోని 70 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ చైర్మన్‌కథలప్ప, విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, తహసిల్దార్‌ఎల్లన్న, ఆయా గ్రామాలసర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జిఎంఆర్‌ను సన్మానించిన అడ్వకేట్లు...**

మండలంలోని దమగ్నాపూర్ గ్రామంలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకొచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఈ రక్షణ చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి ఎందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెద్దమందడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దమందడి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** కష్టాల్లో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోంది. పెద్దమందడి మండల కేంద్రంలో అనారోగ్యపరమైన ఇబ్బందులతో ఆర్థికంగా చితికిపోయిన పలు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమయ్యాయి. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందాలనే లక్ష్యంతో, దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందించి, చెక్కులు మంజూరయ్యేలా ఎమ్మెల్యే చేస్తున్న కృషిని నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించే మేఘారెడ్డి నాయకత్వం నియోజకవర్గానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐ.సత్య రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి, సూర్య రవి, ఉప సర్పంచ్ బోయిని ఉషన్న యాదవ్, సీనియర్ నాయకులు పల్లె సత్యనారాయణ, వాకిటి నరేష్, ఐ.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రాఘవేంద్ర, టీఎంఆర్ నాయకులు గట్టు రాజశేఖర్, జంగం శివ, కురుమన్న, అశోక్, దర్శన్, వెంకటన్న, శ్రీను, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఆదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మా పాలిట దైవం అని లబ్ధిదారులు భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో పేదలకు భరోసా దొరుకుతుందని, ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో తమకు ఆర్థిక వెసులుబాటు కలిగిందని వారు హర్షం వ్యక్తం చేశారు. మాట ఇస్తే తప్పని ప్రభుత్వం.. పేదవాడి సొంత ప్రభుత్వం.. మన కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ లబ్ధిదారులు ప్రభుత్వానికి జేజేలు పలికారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

**పేదల సొంతింటి కల సాకారం : కాంగ్రెస్ నాయకులు**



దంపతులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

**నర్వ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా నర్వ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్‌తో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిర్మాణము పూర్తి చేసి శుక్రవారం గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇంటిని మండల అధ్యక్షుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల సాధ్యమైందని, నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఇంటి యజమానులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల్లో కృషి చేస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి.కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణ్, జిల్లా నాయకులు ఎన్.శ్రీనివాసరెడ్డి, సంజీవ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బీసం రవి, గ్రామస్తులు రవీందర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్‌కు ఘన సన్మానం



**కల్వకుర్తి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి క్లబ్ కేసిజిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్‌ను, వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్‌లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ జూలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కల్మిచర్ల రమేష్, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రత్నమాల మాట్లాడుతూ వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చాలా సేవ కార్యక్రమాలు చేపట్టారని, సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నాపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను...

**◆ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.అంజయ్య**



రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.అంజయ్య

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఇప్పటివరకు పార్టీ ఇచ్చిన ప్రతి పనిని నిస్వార్థంతో చేసానని, తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించి నందుకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.అంజయ్య జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పచెప్పిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా పార్టీకి మంచి గుర్తింపు తెచ్చే విధంగా పనిచేస్తానన్నారు. ఈ మేరకు హైదరాబాదులో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అయన వెంట బిజెపి నాయకులు సంపత్ కుమార్ రాజు గౌడ్, బొంగు గంగన్న ఉన్నారు.

## బావోజీ జాతర రథోత్సవం ప్రశాంతంగా ముగింపు



బావోజీ జాతర రథోత్సవం సందర్భంగా పోలీస్ బందోబస్తు

**మద్దూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన బావోజీ జాతర రథోత్సవం పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య తెల్లవారుజామున ప్రశాంతంగా ముగిసిందని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరైనప్పటికీ, పోలీసుల సమన్వయం, అప్రమత్తతతో కార్యక్రమం అంతరాయం లేకుండా సజావుగా కొనసాగింది. జాతర పూర్తిగా ముగిసే వరకు ఇదే విధంగా పటిష్ట బందోబస్తు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

**దేవరకద్ర, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలం పేరూరు గ్రామంలో 1950 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభించడం జరిగింది. కాబట్టి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 19న డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమం నిర్వహించనున్నారు. పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు కలిసి కార్యక్రమం వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేసి ఆయన పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని కోరారు. డైమండ్ జూబ్లీ వేడుకలు పూర్వవిద్యార్థుల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వంగూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన యాదవుల కులదైవం శ్రీశ్రీపెద్దమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారికి ప్రత్యేక పూజలు గత రెండు రోజులుగా యాదవులు గ్రామ ప్రజలు నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం గణపతి పూజ, దేవతరాదన పూజలు, జపాలు, అభిషేకం, హోమం, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు దేవత హోమాలు, ప్రవేశ పూజ, రాత్రి పలపుష్ప ధాన్యాధి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి కరుణ కటాక్షాలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆ తల్లి చల్లని దీవెనలతో గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో మెలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని వేడుకున్నారు.

## నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయి : సీఐ రఘువీర్‌రెడ్డి

**వెల్దండ, ఏప్రిల్3 ప్రభాతవార్త:** గ్రామాలలో నేరాలు అరికట్టేందుకు సీసీకెమెరాలు ఎంతో దోహదపడతాయని సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సై కురుమూర్తితో కలిసి సిఐ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నేరాలు అరికట్టడంలో సర్పంచులపాత్ర ఎంతో కీలకమైందని, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామాలలో ఎవరైనా గంజాయికి బానిసలైన వారి సమాచారంపోలీసులకు సమాచారమందించాలని, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలపై ప్రజలకుగ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రఘువీర్‌రెడ్డి

## మల్లేపల్లిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాదిరెడ్డికి ఘన సన్మానం



బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాదిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**రాజాపూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ యాదిరెడ్డి జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గురువారం వ్యాపారవేత్త లింగరెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామవాసి జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా సంతోషకరమైన విషయం అని అనందం వ్యక్తం చేశారు. అదే విధంగా అబ్వకేట్ యాదిరెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడి అవకాశం కల్పించిన తోటి అడ్వకేట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మాల్లేపల్లి గ్రామంలో ఉన్న ప్రతి పేదవాడికి న్యాయం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. మల్లేపల్లి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ లింగం, నారాయణరెడ్డి, వెంకట్ రాజు, బండకడి శ్రీనివాస్ రెడ్డి, యోగనాద్, పొలమోని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఆల్వాల శ్రీశైలం, బుచ్చయ్య , అవ రాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### బిజెపి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య



హిందూ సమ్మేళన సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో ఆత్మీయ హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే హిందూ సమ్మేళనము మార్చి 6 సాయంత్రం ఐదు గం.లకు శ్రీనల్లజానమ్మ దేవాలయం నుండి ర్యాలీగా బయలుదేరి శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని రాంలీలా మైదానం దగ్గర జరగబోయే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమస్త హిందూ బంధువులు ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ ఐక్యతను, సమరసతను చాటవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ అధ్యక్షులు డా.శ్రీరామ్, మాలే కటి నరసింహారెడ్డి, కావలి వెంకటేష్, శ్రీనివాస్ బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి, కర్ని స్వామి, దేవరింటి నరసింహారెడ్డి, మక్తల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, సత్యనారాయణ , రామ్ మహదేవ్, విద్యాసాగర్, రాకేష్, శ్రీధర్, బీజేవైఎం నాయకులు రాజు గౌడ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో కానిస్టేబుల్ రాజశేఖర్‌కు సిల్వర్ మెడల్

**జడ్చర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, పోలెపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కటిక రాజశేఖర్ జాతీయ స్థాయిలో ఫోటోగ్రాఫ్ విభాగాల్లో సిల్వర్ మెడల్ సాధించాడు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో ఈనెల 29 ప్రారంభింభమైన 69వజాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో హైదరాబాద్ సిటీ ఆర్మ్‌డ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కటిక రాజశేఖర్ ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ విభాగంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజిత పతకాన్ని కైవసం చేసుకోవడంతోపాటు, ఫోటోగ్రఫీ టీం విభాగంలోను రన్నరప్ ట్రోఫీ సాధించాడు. జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాన్ని సాధించినందుకు ఈసందర్భంగా "కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద రాయ్" చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.



సిల్వర్ మెడల్ అందుకున్న కానిస్టేబుల్ రాజశేఖర్

## అమిస్తాపూర్‌లో వివాహానికి హాజరైన జీఎంఆర్

**భూత్పూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** శుక్రవారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడోవార్డు అమిస్తాపూర్‌లో జరిగిన సోను-పూజితల వివాహానికి దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డిలతో పాటు ఐదోవార్డు కౌన్సిలర్ కెంద్యాల పద్మ, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ చంద్రకళలతో పాటు కాంగ్రెస్ నాయకులు రేకులపాటి భూపతిరెడ్డి, లిక్కి విజయ్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, బజార్ పరుశురాం, మొహ్మద్ అఫ్రోజ్, పాష, కెంద్యాల నరేందర్, కెంద్యాల రాజేష్‌కుమార్, కెంద్యాల మశ్చందర్, మట్టి ఆనంద్, పవన్‌కుమార్, శ్రీదేవి, కోరె పవన్, నిమ్మల సాయి, డోకూర్ శేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

## పాఠశాల పక్కనే మురికి నీరు

### ● దురువాసనతో భోజనాలు చేయాలెకపోతున్న విద్యార్థులు



పాఠశాల గోడ పక్కనే నిలిచిన మురుగు నీరు, చెత్త చెదారం

**గద్వాల ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పాఠశాల పక్కనే మురికి నీరు నిలిచి దురు వాసన రావడంతో విద్యార్థులు తీవ్ర ఇంబందులకు గురవుతున్నారు. పాఠశాలలో భోజన సమయంలో విద్యార్థులు దుర్వాసనకు సక్రమంగా భోజనం చేయాలేక పోతున్నామని వాపోయారు. ధరూర్ మండలం గార్లపాడు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల పక్కనే తరుచు మురికి నీరు ప్రవహిస్తు, మురికి కూపంగా మారిన గ్రామం పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా వెంటనే పనులు చేపట్టి మురుగును తొలిగించాలని, అదే విదంగా గ్రామంలోనెలకొన్న పారిశుధ్య సమస్యలనుతొలిగించి విద్యార్థులకు, గ్రామాస్తులకు ఇంబందులు కలుగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కొబ్బరి నీళ్లతో లాభాలెన్నో..!

**దేవరకద్ర, ఏప్రిల్3 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలో పెరుగుతున్న ఎండలకు చూసి జనం ఆందోళన చెందుతున్నారు. శరీరంలోని ఉష్ణోగ్రత ఎక్కువ అవ్వడంతో ఎన్ని నీళ్లు తాగిన దాహం తీరడం లేదు. ఉష్ణ తాపాన్ని తట్టుకునేందుకు శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరణం చెందేందుకు ప్రజలు, కొబ్బరి బొండాలను ఆశ్రయిస్తున్నారు. కొబ్బరి నీళ్లలో అన్ని రకాల పోషక విలువలు అధికంగా ఉండడంతో వేసవిలో కొబ్బరి బోండాలకు విపరీతమైన గిరాకీ పెరిగింది. అయితే ఆ కొబ్బరి బొండంలో పోషక విలువలు తెలిసినవారు ఏడాది మొత్తం తాగుతూనే ఉంటారు. ఎందుకంటే కొబ్బరి బొండం ఔషధగని. చాలామందికి ఎండలో బాగా తిరిగిన బాగా అలసట అనిపించిన వెంటనే గుర్తొచ్చేది కొబ్బరి బోండం. మార్కెట్లో ఎన్నో రకాల శీతల పానీయాలు దొరుకుతున్న దాహార్తిని తీర్చి, మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది కొబ్బరి బొండం మాత్రమే. ప్రకృతి నుంచి లభించే కొబ్బరి నీటిని సర్వరోగ నివారినిగా భావిస్తారు. కొబ్బరి బొండం నీటిని వారం క్రమం తప్పకుండా తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. కోనసీమ బెంగళూరు కేరళ తదితర ప్రాంతాల నుంచి వివిధ రకాల కొబ్బరి బోండాలు వస్తున్నాయి. ఆయా ప్రాంతాల నుండి దిగుమతి అవుతున్న కొబ్బరి బోండాలకు 40 నుండి 50 రూపాయల వరకు కూడా ధరలు పలుకుతున్నాయి. అయినప్పటికీ కలుషితం కానీ స్వచ్ఛమైన నీరు తాగడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. కొబ్బరి బొండంలోని పోషక విలువలు ఇవే...నిత్యం కొబ్బరి బొండం తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది...శీతాకాలంలో కూడా కొబ్బరి బొండం తాగడం వల్ల జలుబు రాకుండా ఉంటుంది..కొబ్బరి బోండాన్ని వారం పాటు తీసుకుంటే ఇంతకుముందు లేని ఉత్సాహం వస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు...కొబ్బరి నీళ్ల తాగడం వల్ల శరీరంలో టాకీన్స్ తొలగడమే కాక ,కిడ్నీలో రాళ్లు కూడా క్రమేపి తగ్గుతాయి...కొబ్బరి నీళ్ల నిత్యం తాగడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది...కొబ్బరి నీళ్ల తాగితే డిహైడ్రేషన్ వల్ల వచ్చే తలనొప్పిని తగ్గించుకోవచ్చు...తల్లి పాలలో ఉండే లాంకిక్ యాసిడ్ కొబ్బరిబోండం నీళ్లలో కూడా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. కాబట్టి ఈ నీళ్లను తాగితే మానసిక శరీరక ఎదుగుదల చెక్కగా ఉంటుంది....గర్భిణీలు నిత్యం కొబ్బరి నీళ్ల తాగడం వల్ల గర్భాశయంలో ఉన్న సమస్యలు తగ్గి, బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు...కొబ్బరి నీళ్ల కంటి చూపు మెరుగుపరచడానికి తోడ్పడతాయి...కొబ్బరి నీళ్ల తాగడం వల్ల చర్మంపై ముడతలు రావడం తగ్గి, వయసు తక్కువగా కనబడుతూ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



కొబ్బరి బొండాలు విక్రయిస్తున్న దృశ్యం

# భక్తి, బలం ధైర్యానికి ప్రతీక

### హనుమాన్ జయంతి వేడుకల్లో విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** హనుమంతుడు భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక అని, ఆయన ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరంలోని టిడిగుట్ట హనుమాన్ దేవాలయం, బండ్లగేరి హనుమాన్ దేవాలయం వద్ద భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు నందిపేట రాజు, వెన్నెల రఘు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పుంజాల శ్రీనివాస్, నాయకులు లీడర్ రఘు, దోమ పరమేశ్వర్, రమణయ్య, శ్రవణ్ కుమార్, గోరట్ల బాలయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి వేడుకల్లో విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## బార్ కౌన్సిల్ అభివృద్ధికి కృషి

### ప్రభుత్వ విప్ యెన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కౌన్సిల్ నూతన సభ్యులు



ప్రభుత్వ విప్ యెన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కౌన్సిల్ నూతన సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ బార్ కౌన్సిల్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొత్తగా ఎంపికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సభ్యులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ ఎన్నికపై ఆనందం వ్యక్తం చేస్తూ, బార్ కౌన్సిల్ అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ బలోపేతానికి చేపట్టనున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదులు సమాజంలో న్యాయం నిలబెట్టే కీలక వర్గమని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందేలా, న్యాయపరమైన అవగాహన పెంపొందేలా బార్ కౌన్సిల్ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడంలో ముందుండాలని కోరారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన బార్ కౌన్సిల్ సభ్యులు తమ పదవులను సమర్థవంతంగా నిర్వహించి, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో బార్ కౌన్సిల్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించడానికి తాను సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, పిపి సుదర్శన్‌రెడ్డి, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వెంకటయ్య, సభ్యులు మమత, విష్ణు వేద, వంశీకృష్ణ, కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

### స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల్లో

## సౌకర్యాలు నిల్

### ఉపాధ్యాయులకు ఇబ్బందులు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** జిల్లాలోని ఎస్ఎస్‌సీ (పదో తరగతి) జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండుతున్న ఎండలకు తోడు, కేంద్రాల్లో కనీస వసతులు కరువవడంతో విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు అస్వస్థతకు గురవుతున్నారు. గదుల్లో ఫ్యాన్లు సరిగ్గా పని చేయకపోవడంతో ఉపాధ్యాయులు చెమటతో తడిసిముద్దవుతున్నారు. ఉక్కపోత వల్ల ఏకాగ్రత దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి సరిపడా చల్లని మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేదని ఉపాధ్యాయులు మండి పడుతున్నారు. పది రోజుల పాటు సాగే ఈ మూల్యాంకన ప్రక్రియలో ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే స్పందించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ప్రతి గదిలో పని చేసే ఫ్యాన్లు, చల్లని తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించాలని, లేనిపక్షంలో విధులను బహిష్క రించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులకే పరిమితం చేస్తుందే తప్ప అమలుకు నోచుకోవడం లేదని డివైఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించాడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ.50వేల నుండి రూ.4లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందని, ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షల 27వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం 2025 జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పథకం లబ్దిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి, వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు విజయ్, భాస్కర్, సురేందర్, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

## వీర శివాజీకి ఘనంగా నివాళులు

**జడ్చర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణంలో శుక్రవారం ఛత్రపతి శివాజీ వర్ధంతి పాత బజార్‌లోనిఅభయాంజనేయ సేనవారి ఆధ్వర్యంలో శివాజీ విగ్ర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మహిళ సంయోజకురాలు మాతృశక్తి లావణ్య, అమృత, రమాదేవి, అనిత, విశ్వహిందూ పరిషత్ సభ్యులు నగరసహాధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్ సుజిత్ కుమార్ అగర్వాల్, నిఖిల్, విక్కీ, సంస్కార భారతి జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల రాధాకృష్ణ, హిందు వాహిని భజరంగ్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి పరవశమైన దామరగిద్ద

### కన్నుల పండుగగా ముగిసిన విగ్రహ ప్రతిష్టాపన



**దామరగిద్ద, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో నిర్వహించిన షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం షిరిడి సాయిబాబా కొలువుదీరగా, ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా వన్నాడ విజయలక్ష్మి - వెంకటప్ప దంపతులు సాయిబాబాకు విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ కుమార్ ముదిరాజ్, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్‌రెడ్డి, సరాఫ్ నాగరాజ్, కోనంగేరి హనుమంతు, పుట్టి ఈదప్ప తదితర ప్రముఖులు హాజరయ్యారు. అలాగే కాసా మఠం గుర్మిట్కల్‌కు చెందిన శ్రీ శాంత వీర మృగ రాజేంద్ర స్వాములు, మల్కేడ్ కోట్రేశ్వర శివాచార్య స్వాములు, అంద్రికే లింగప్ప తాత, శ్రీశైలం శ్రీ రుద్రస్వాములు తదితర మఠాధిపతులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తి పారవశ్యంతో నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ మహోత్సవాలు కన్నుల పండుగగా నిలిచాయి.



షిర్డీసాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన చేసిన దృశ్యం

## విమర్శలు, ప్రతి విమర్శలు పట్టించుకోం..

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తున్నాయని, ఈ సమస్యలకు పరిష్కారం కోసం రూ.600 కోట్ల వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ కు ముఖ్యమంత్రి చేత గతంలో శంకుస్థాపన చేపట్టినట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పట్టణానికి దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని చెప్పారు. మహబూబ్‌నగర్ మరింతగా అభివృద్ధి చెందుతుందని, అందులో భాగంగా పట్టణం చుట్టూ రింగ్ రోడ్ల నిర్మాణాలు, నేషనల్ హైవే కనెక్టివిటీ విస్తరణ, బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వేతో అనుసంధానం, ఎకనామిక్ కారిడార్‌లో భాగస్వామ్యం, ఇవి నగరాన్ని లాజిస్టిక్స్, ఇండస్ట్రియల్ ఎడ్యుకేషన్‌హబ్‌గా తీర్చిదిద్దనున్నాయని ఆయన చెప్పారు. కొన్ని అభివృద్ధి ప్రాజెక్టులకు భూసేకరణ అవసరం ఉన్నందున ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన పరిహారం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ఎస్.శేఖర్, పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, విట్టల్ రెడ్డి, యాదగిరి, నాయకులు శాంతన్న యాదవ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి శ్రీహరి వెంటనే మంత్రి తుమ్మలకు ఫోన్ చేసి బాలానగర్‌లో మొక్కజొన్న రైతుల కష్టాలను వివరించి, బాలానగర్ మండలంలో వెంటనే కొనుగోలు కేంద్రంఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి బాలానగర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా మంత్రి తుమ్మల తో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నందుకు మంత్రి తుమ్మల, వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై తక్షణం స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి లకు మండల రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు వెడల్పులో నష్టపోకుండా చూడాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రం నుంచి చారకొండకు నూతనంగా నిర్మించే డబుల్‌రోడ్డు నిర్మాణ పనుల్లో అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామ చివరి వరకు ఉన్న ఇండ్లకు పెద్ద ఎత్తున నష్టపోకుండా చూడాలని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి గిరిగౌడు, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజుకు బాధితులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెడల్పులో ఇండ్లు దుకాణాలను తొలగించినట్లయితే పెద్ద ఎత్తున నష్టపరిహారంతోపాటు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సీఎం స్వగ్రామంలో ఏ విధంగా నష్టపరిహారం అందించారో అదే విధంగా మాకుఅందించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో వై.విజేందర్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, తంబాల్, రామాచారి, శ్రీశైలం, శోభన్ బాబు, ప్రహ్లాద్, శ్రీశైలం, సైదులు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**కెటిదొడ్డి ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** గట్టు మండలం బల్గేర గ్రామం నుండి మండల పరిధిలోని చింతల కుంట గ్రామం వైపు నుంచి కెటిదొడ్డి గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి ట్రాక్టర్ డ్రైవర్ హనుమంతు, ఓనర్ రమేష్ ఊరు: బల్గేర, లపై కేసు నమోదు చెయ్యడం జరిగింది. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పి.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కీ.శే.కళ్యాణం యశోదమ్మ నరసయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర రామ్ లీలా మైదానం నందు కీ॥శే॥ కళ్యాణం యశోదమ్మ నరసయ్య (వర్కుర్ గ్రామం ) జ్ఞాపకార్థం వాసవియన్ కళ్యాణం కృష్ణయ్య, కళ్యాణం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ వాకిటి మనస హనుమంతు, ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త ప్రానేష్ చారి అయ్య, కళ్యాణం కృష్ణయ్య వారి కుటుంబ సభ్యులు, వాసవిక్లబ్, వనిత క్లబ్ వారిచే చలివేంద్రం ప్రారంభం చేయడం జరిగింది. ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో కళ్యాణం కృష్ణయ్య వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడంహర్షణీయమని అన్నారు. దాతలు కళ్యాణం కృష్ణయ్య, వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా అమ్మ నాన్న జ్ఞాపకార్థం ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొరిసెట్టిభాస్కర్, ఫాస్ట్ ప్రెసిడెంట్‌లు కల్వ శ్రీనివాస్, బిలకంటి నరసయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కోశాధికారి తాలంపల్లి పవన్ కుమార్, వనిత క్లబ్ సెక్రెటరీ కౌకుంట్ల నందిని, కోశాధికారి తాలంపల్లికావ్య, దాతలు కళ్యాణం పద్మ, కళ్యాణం కృష్ణయ్య, కట్ట శ్రీనివాస్, ఓబులాపూర్ సుగురయ్య శెట్టి, గుగ్గిళ్ల రాము, కె. సుభాష్, కె. నవీన్, కె. వెంకటేష్, పి.కిష్టయ్య, కొండ హరీష్, గంగప్ప, కుర్మి రెడ్డి, ఆర్య వైశ్య సంఘము, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులపై 5% రాయితీ

**మద్దూర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు 2026, 27ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు చెల్లించే వారికి ప్రత్యేక రాయితీ ప్రకటించారు. తేదీ ఏప్రిల్ 01 నుండి 30తేదీ వరకు పన్నులు చెల్లించే వారికి 5శాతం డిస్కౌంట్ అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ అవకాశాన్ని మున్సిపాలిటీపరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని, గడువులోగా పన్నులుచెల్లించాలని ఆయన సూచించారు. ముందస్తుగా పన్నులు చెల్లించడం ద్వారా ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చని కూడా పేర్కొన్నారు.